# విజయవాడ ఆంధ్రప్రభ

మంగళవారం, 29 జూలై 2014 • 12 పేజీలు




### విదేశీ వైద్య విద్యకు వారధిగా

# మెడికో అబ్రాడ్

(కెఎన్ఎన్ ప్రతినిధి / విజయవాడ)

విదేశీ విద్యను అభ్యసించాలనుకున్న వారికి మెడికో అబ్రాడ్ వారధిగా నిలుస్తుందని సంస్థ మార్కెటింగ్ ప్రమోటర్ వరుణ్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన సంస్థ వివరాలు వెల్లడించారు. నీలిదేశంగా పేరుగాంచిన బెలారూస్‌లో మెడికల్ యూనివర్శిటీల విద్యాప్రమాణాలు విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు వేస్తాయన్నారు. వైద్యవిద్య నేర్పడంలో ఐదారు దశాబ్ధాల అనుభవంగల బెలారూస్ మెడికల్ యూనివర్శిటీలు ఇంగ్లీషు మీడియం వైద్యవిద్య బోధనలో తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయన్నారు. ప్రభుత్వరంగం నుంచి పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం, సకల సదుపాయాలు పొందటం వల్ల అత్యాధునిక వైద్యపరికరాలు, లేబరేటరీలు, హాస్పటల్స్ కలిగి ఉండి, ఉత్తమ బోధనా ప్రమాణాలను చేకూరుస్తాయి. గవర్నమెంటు పర్యవేక్షణలోని ప్రభుత్వ యూనివర్శిటీలు తల్లిదండ్రులకు పూర్తి భరోసా ఇస్తాయన్నారు. యూరప్ దేశాల్లో ఉద్యోగాలు సులభంగా లభిస్తాయన్నారు. బెలారూస్‌లో ప్రపంచ ప్రఖ్యాత గోమెల్ మెడికల్ యూనివర్శిటీ, విటెబ్స్క్ మెడికల్ యూనివర్శిటి, బెలారూషియన్ మెడికల్ యూనివర్శిటీలు ఫీజును సెమిస్టర్ పరంగా కట్టుకునే వెసులుబాటు కల్పిస్తున్నాయన్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే మెడికో అబ్రాడ్ సంస్థ చైనా, బెలారస్, రొమేనియాలలోని అనేక మెడికల్ యూనివర్శిటీలకు ప్రతినిధి అన్నారు. 12 సంవత్సరాల్లో రెండువేల మందికిపైగా విద్యార్థులను విదేశాలకు పంపినట్లు తెలిపారు. ప్రతీ మధ్య తరగతి కుటుంబంలో ఒక డాక్టర్ ఉండాలన్నదే మెడికో అబ్రాడ్ ఆశయమని మేనేజింగ్ పార్టనర్ వి. రాజారామ్ తెలిపారు.



మాట్లాడుతున్న బెనారస్ యూనివర్సిటీ డీన్ అలీనా